క్లుప్తంగా

అంజయ్యయాదవ్ చిత్రపటానికి మాజీమంత్రి జగదీష్‌రెడ్డి నివాళి



అంజయ్యయాదవ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి

సూర్యాపేటటౌన్ : పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ తండ్రి వూర అంజయ్య యాదవ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. బుధవారం మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి అంజయ్య యాదవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

వాలీబాల్ పోటీల్లో కానిస్టేబుల్‌కు పతకం



మెడల్ చూపుతున్న కానిస్టేబుల్ సల్మాబేగం

నాగారం : కరీంనగర్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మూడో పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో నాగారం పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న సల్మా బేగం వాలీబాల్ క్రీడల్లో 5వ జోన్ తరఫున పాల్గొని రజత పతకం సాధించింది. ఈ సందర్భంగా ఆమెను స్థానిక ఎస్‌ఐ ఐలయ్య, పోలీసు సిబ్బంది అభినందించారు.

ప్రైవేట్ అధ్యాపకులకు ఇంటర్ ప్రాక్టికల్ డ్యూటీ ఇవ్వాలి



డీఐఈఓ భానునాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సూర్యాపేటటౌన్ : ప్రైవేట్ కళాశాలలో పనిచేసే అధ్యాపకులకు ఇంటర్ ప్రయోగ పరీక్షల డ్యూటీ గతంలో మాదిరిగానే ఇవ్వాలని తెలంగాణ లెక్చరర్ ఫోరం నాయకులు కోరారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా ఇంటర్మీడియట్ అధికారి భానునాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్.నాగేశ్వరరావునాయక్, తెలంగాణ లెక్చరర్ ఫోరం రాష్ట్ర జనరల్ సెక్రటరీ గంజికుంట్ల గోపీనాథ్ మాట్లాడారు. ప్రభుత్వం గతంలో ఎన్నడూలేని విధంగా ప్రైవేట్ అధ్యాపకులకు డ్యూటీ విషయంలో వివక్షత చూపడం అన్యాయమన్నారు. ఈ సందర్భంగా డీఐఈఓ మాట్లాడుతూ.. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాలు బహూకరణ

అర్వపల్లి : అర్వపల్లిలోని జెడ్పీహెచ్‌ఎస్ గ్రంథాలయానికి పిల్లలమర్రి పినవీరభద్ర కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు శీల అవిలేను 'చదవండి.. చదివించండి' అనే నినాదంతో ముందుకెళ్తూ బుధవారం 100కథల పుస్తకాలను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కథల పుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విమల, మల్లేష్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరించాలి



వాటర్ బాటిళ్లు పంపిణీ చేస్తున్న దాత

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని లోయపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం గంట యల్లయ్య కోరారు. బుధవారం మండలంలోని లోయపల్లి గ్రామానికి చెందిన తాడూరి వెంకటచారి జ్ఞాపకార్థం స్థానిక పాఠశాలలోని పిల్లలకు వాటర్‌బాటిళ్లు, పెన్నులు, పుస్తకాలు, పెన్సిల్స్ అందజేశారు. అలాగే అన్నప్రసాద వితరణ చేపట్టి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు కె.లింగయ్య, పి.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

మద్దిరాల : మండలంలోని కుక్కడం లిటిల్ బర్డ్స్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల వేషధారణలో అలరించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల హెచ్‌ఎం స్వామిదాస్ యాదవ్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయ, వాసు, విజిత, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

బాలికల్లో ఆత్మస్థైర్యం నింపేలా..

- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినులకు కరాటేలో శిక్షణ
- వారంలో రెండు రోజులు సాధన చేయిస్తున్న ప్రత్యేక శిక్షకులు
- సద్వినియోగం చేసుకుంటున్న విద్యార్థినులు



కందగట్ల పాఠశాలలో కరాటే సాధన చేస్తున్న విద్యార్థినులు

ఆత్మకూర్ (ఎస్) : సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాలు, వేధింపుల నుంచి బాలికలు తమను తాము రక్షించుకోవడంతో పాటు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండేలా ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాల్లో చదివే విద్యార్థినులకు కరాటేలో శిక్షణ ఇప్పిస్తోంది. గత రెండు సంవత్సరాలుగా ఆత్మకూర్ (ఎస్) మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల్లో వారంలో రెండు రోజులు రెండు గంటల చొప్పున విద్యార్థినులతో కరాటే సాధన చేయిస్తున్నారు. దీంతో విద్యార్థులు శారీరక మానసిక ఆత్మస్థైర్యాన్ని పొందుతున్నారు. ప్రస్తుత సమాజంలో తమ పిల్లలను చదువులకోసం తల్లిదండ్రులు బయటికి పంపించాలంటేనే ఆందోళన చెందుతున్నారు. బాలికలకు చదువు ఒక్కటే సరిపోదని వారు ఆపద సమయంలో తమను తాము రక్షించుకునేందుకు కరాటే లాంటి సెల్ఫ్ డిఫెన్స్ ఎంతో అవసరమని ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రూపొందించింది.

మూడు నెలల శిక్షణతో..

ఆర్‌ఎంఎస్ నిధులతో విద్యార్థినులతో కరాటేలో సాధన చేయిస్తున్నారు. ప్రతి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు అబ్బాయిలతో దీటుగా ఉండేలా కరాటేలో ఆత్మరక్షణ, ఎదురుదాడిలో శిక్షణ ఇస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వం ఇప్పటికే శిక్షకులను సైతం నియమించడంతో ప్రత్యేక శిక్షకుల సమక్షంలో కరాటే శిక్షణలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమం మూడు నెలల పాటు కొనసాగనుంది. కరాటేతో విద్యార్థినుల్లో తమపై తమకు నమ్మకం, ఆత్మస్థైర్యం పెరగడం చూసి వారి తల్లిదండ్రులు విద్యాసంవత్సరం మొత్తం నిత్యం కరాటేలో శిక్షణ ఇస్తే బాగుంటుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

కరాటే ఎంతో అవసరం



మా పాఠశాలలో ఆత్మరక్షణ కోసం కరాటేను నేర్పిస్తున్నారు. కరాటే మాస్టర్ పలు మెళకువలు చెబుతున్నారు. తమను తాము ఎలా రక్షించుకోవాలో సూచిస్తున్నారు. దీంతో ఎదుటి వారిని ఎదుర్కొంటామనే నమ్మకం కలుగుతుంది. ప్రస్తుత సమాజంలో ప్రతిఒక్కరికి కరాటే ఎంతో అవసరం. ముఖ్యంగా అమ్మాయిలకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

\- భవ్య, విద్యార్థిని

ఆరోగ్యంతో పాటు ఆత్మస్థైర్యం



కరాటేతో తమపై తమకు ఎంతో నమ్మకం ఏర్పడుతోంది. ఆపదలో ఎంతగానో ఉపయోగపడుతోంది. అలాగే మనిషి ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతోంది. ప్రతిఒక్కరూ కరాటే నేర్చుకోవాలి. ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో నిత్యం గంట పాటు ఈ కరాటేలో శిక్షణ ఇస్తే బాగుంటుంది.

\- చందన, విద్యార్థిని

విప్లవ సంస్కృతి ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలి



సభలో మాట్లాడుతున్న కోటేశ్వరరావు

భానుపురి (సూర్యాపేట) : విప్లవ సంస్కృతి ఉద్యమాన్ని మరింతగా తీవ్రతరం చేయాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉందని ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వి.కోటేశ్వరరావు అన్నారు. బుధవారం పట్టణంలో రెండు అరుణోదయ సాంస్కృతిక సమైక్యల విలీన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రెండు అరుణోదయ సంస్థలు రానున్న కాలంలో సాంస్కృతిక ఉద్యమాన్ని తమ భుజాల మీద ఎత్తుకోవాలన్నారు.అనంతరం యోచన మాట్లాడుతూ.. తుపాకి తూటా ఎంత బలమైనదో కళాకారుడు చేతిలోని డప్పు అంత బలమైనవిగా గుర్తించాలన్నారు. సభకు ముందు పట్టణంలో పాత వ్యవసాయ మార్కెట్ నుంచి శంకర్‌విలాస్ మీదగా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అరుణోదయ రాష్ట్ర అధ్యక్షుడు పి.నాగన్న సంఘం జెండాను ఆవిష్కరించారు. సభలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కె.గోవర్ధన్, ఆవునూరి మధు, జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్‌కుమార్, విలీన సభ రాష్ట్ర అధ్యక్షుడు వేణు, రాయి కృష్ణ, డాక్టర్ రంగారెడ్డి, ధర్మార్జున్, చిన్ని, భద్రయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీశైలం, ఉదయగిరి, చిరంజీవి, కిషన్, కంచనపల్లి సైదులు, సంజీవ, బొంగరపు వెంకన్న, లక్ష్మి, జ్యోతి, రాజమల్లయ్య, ఉమేష్, నాగేష్, వెంకన్న, పవన్, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య పాల్గొన్నారు.

అరుణోదయ రాష్ట్ర కమిటీలో చోటు

ఆత్మకూర్ (ఎస్) : తెలంగాణ రాష్ట్ర అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర కమిటీలో ఇద్దరు మండల వాసులకు చోటు దక్కింది. మండల పరిధిలోని ఏపూరుకు చెందిన కంచనపల్లి సైదులు రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, బొప్పారం గ్రామానికి చెందిన ఎర్ర ఉమేష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బుధవారం ఎన్నికయ్యారు. సూర్యాపేటలో నిర్వహించిన అరుణోదయ రెండు రాష్ట్ర కమిటీల విలీన సభ అనంతరం ఎన్నుకున్న కమిటీల్లో వారికి చోటు దక్కింది.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిశోర్ సమక్షంలో పార్టీలో చేరుతున్న కార్యకర్తలు

తుంగతుర్తి : తుంగతుర్తి గ్రంథాలయ మాజీ చైర్మన్ గోపగాని రమేష్‌తో పాటు మరో 50మంది కార్యకర్తలు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు రాజీనామా చేసి బుధవారం మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, మాజీ గాదరి కిషోర్‌కుమార్‌ల సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గుజ్జ యుగేందర్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, నాయకులు గుండాగాని రాములుగౌడ్, దుర్గయ్య, గోపగాని శ్రీనివాస్, వహిద్, లతీఫ్, గోపగాని వెంకన్న, పాషా, రాంబాబు, సతీష్, మహేష్, కిరణ్, నందన్, శివ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ, రాస్తారోకో



రహదారిపై రాస్తారోకో చేస్తున్న న్యాయవాదులు

చివ్వెంల : హనుమకొండ బార్ అసోసియేషన్ సభ్యుడు, న్యాయవాది గంధం శివపై దాడి చేసిన ట్రాఫిక్ సీఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం సూర్యాపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రోజురోజుకు న్యాయవాదులపై దాడులు పెరుగుతున్నాయని, ప్రభుత్వం వెంటనే న్యాయవాదుల పరిరక్షణ చట్టాలన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు బాణాల విజయ్‌కుమార్, కుంట్ల ధర్మార్జున్, దండ వెంకట్‌రెడ్డి, పిట్టల వెంకటేశ్వర్లు, జవహర్, రాంపాక ఉప్పలయ్య, డి.నారాయణ, ఎండీ అబ్దుల్ లతీఫ్, ధరావతు వీరేష్‌నాయక్, సుంకరి రవికిశోర్, మీసాల శ్రీనివాస్, కేదారి లక్ష్మణ్, కుంచం చంద్రకాంత్, పెండెం వాణి, శశిరేఖ, తిరుమల్ నాయక్, ప్రకాశ్, గోపి పాల్గొన్నారు.

జాతర పోస్టర్ ఆవిష్కరణ

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో ఈ నెల 12నుంచి 17వరకు శ్రీలక్ష్మీతిరుపతమ్మ గోపయ్య స్వామి జాతర నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి తెలిపారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో జాతరకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. ఉత్సవాల సందర్భంగా తెలుగు రాష్ట్రాల స్థాయి మహిళా ఇన్విటేషన్ కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, జూలకంటి వెంకటరెడ్డి, రాజీవ్‌గాంధీ, బిజిగ గోపి, బాదె ధర్మయ్య, బొమ్మిరెడ్డి రవీందర్‌రెడ్డి, జాల సైదులు, గొట్టిపర్తి సైదులు, వెన్న గోపిరెడ్డి, అనంతుల అంజయ్య, కీర్తి వెంకట్రావుగౌడ్, బొల్లం శ్రీను, షేక్ చాంద్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఆలయ చైర్మన్ నర్సిరెడ్డి, కమిటీ సభ్యులు

బీసీలు ఎదగకుండా కుట్ర

తిరుమలగిరి : బీసీలు రాజకీయంగా ఎదగకుండా అణచివేయడానికి కుట్రలు జరుగుతున్నాయని బీసీ సంఘం నాయకులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం, బీసీ కులాల ఆధ్వర్యంలో నాయకులు మహాత్మాగాంధీ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వే నిర్వహించి బీసీల వివరాలు తక్కువకే చూపించడం బీసీలను అవమానించడమేనని అన్నారు. కార్యక్రమంలో సామాజిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కొత్త గట్టు మల్లయ్య, యాదవ సంఘం పట్టణ అధ్యక్షుడు సీహెచ్.హన్మంతు, కడెం లింగయ్య, రాంప్రభు, సోమయ్య, బ్రహ్మం, మల్లయ్య, మురళీ, వెంకన్న, ప్రసాద్, సత్యనారాయణ, సోమనారాయణ, భిక్షం, వెంకన్న, సత్యం, నాగరాజు, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



తిరుమలగిరిలో పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



అర్వపల్లిలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే సామేల్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

తిరుమలగిరి : ఎస్సీ వర్గీకరణ అమలుకు క్యాబినెట్ తీర్మానం చేయడంతో పాటు, బీసీల కులగణన 42శాతం నిర్ధారించినందుకు గాను మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్రపటాలకు బుధవారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిలాల్, పట్టణ అధ్యక్షుడు వీరేష్, అంబేద్కర్, లక్ష్మయ్య, మల్లయ్య, సుధాకర్, దానయ్య, లింగయ్య, రాము గౌడ్, నరేష్, గణేష్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : ఏబీసీడీ వర్గీకరణ బిల్లులను దేశంలో మొట్టమొదటి సారిగా తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కిందని డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ నాయకుడు మంద కృష్ణమాదిగ అహర్నిశలు చేసిన పోరాట ఫలితమే నేడు ఏబీసీడీ వర్గీకరణకు నాంది పలికిందన్నారు. అసెంబ్లీలో వర్గీకరణ ప్రతిపాదించిన సీఎం రేవంత్‌రెడ్డికి, ఎమ్మెల్యే మందుల సామేల్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తప్పెట్ల శంకర్, దాసరి శ్రీను, మాచర్ల అనిల్, పోలేపాక అంజయ్య, నాగరాజు, అశోక్, సైదులు, ఎల్లయ్య, ముత్తిలింగం, సుధాకర్, ప్రవీణ్, కొమ్ము జనార్దన్, నాగయ్య, వెంకన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : ఎస్సీ వర్గీకరణను అమలు చేయడాన్ని హర్షిస్తూ బుధవారం మండల కేంద్రంలో ఎన్‌ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు సుల్తాన్ నరేష్ ఆధ్వర్యంలో సీఎం రేవంతర్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కొండగడుపుల ప్రవీణ్, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు మల్లం సతీష్‌గౌడ్, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు నెలుట్ల సుబ్బు, తేలుకుంట్ల ఉమేష్‌చారి పాల్గొన్నారు.

అర్వపల్లి : ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం ఆమోదం తెలపడాన్ని హర్షిస్తూ అర్వపల్లిలో బుధవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు, మాజీ సర్పంచ్ జీడి వీరస్వామి, మాజీ జెడ్పీటీసీ కె.అవిలయ్య, కుంకుడుపాల రవీందర్, దిర్శనపు కృష్ణమూర్తి, జీడి భాస్కర్, మచ్చ నర్సయ, బండెల శంకర్, బూర్గుల వెంకన్న, ఇటుకాల చిరంజీవి, సూరారపు వెంకటాద్రి, ఓగోటి లింగయ్య, పందిరి సురేందర్, మహేష్, సుదర్శన్, శ్రీను, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : ఎస్సీ వర్గీకరణ బిల్లును శాసనసభలో ఆమోదించినందుకు గాను బుధవారం మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్రపటాలకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును క్యాబినెట్‌లో ఆమోదింపజేసి మాదిగ ఉపకులాలకు రిజర్వేషన్ పొందే విధంగా కృషి చేసిన ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఇరుగు కిరణ్, నకిరేకంటి వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తుల నాగమల్లు, పాల్వాయి కార్తీక్, నకిరేకంటి మధు, కందుకూరి శ్రీకాంత్, ములకలపల్లి గణేష్, పాల్వాయి మధు, బత్తుల సురేష్, నాగార్జున, శ్రావణ్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ అభివృద్ధికి కృషిచేస్తా

- ఎమ్మెల్యే మందుల సామేల్



ఆలయ బ్రహ్మోత్సవాల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సామేల్, కమిటీ సభ్యులు

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మందుల సామేలు తెలిపారు. బుధవారం రాత్రి స్థానిక శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో ఈ నెల 8న ప్రారంభంకానున్న ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను, ప్రచార రథాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆలయ ఉత్సవ కమిటీని ప్రకటించి వారికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల విజయవంతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్‌గా తిమ్మాపురం పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, ధర్మకర్తలుగా రాగి అనిల్‌కుమార్, దిర్శనపు కృష్ణమూర్తి, బచ్చాటి ప్రవీణ్, పాశం రేఖశ్రీధర్, ఏర్పుల వెంకన్న, దండ వెంకట్‌రెడ్డి, నిమ్మల కుమార్‌లను నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్, బీరవోలు విక్రంరెడ్డి, బైరబోయిన మహరాజు, దాసరి సోమయ్య, బైరబోయిన రామలింగయ్య, కనుకు శ్రీనివాస్, నర్సింగ వెంకటేశ్వర్లు, అల్వాల వెంకటస్వామి, అర్చకులు రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, మాజీ సర్పంచ్ జీడి వీరస్వామి, రవీందర్‌నాయక్, పందిరి సురేందర్, మాజీ ఎంపీపీ మల్లేషం పాల్గొన్నారు.

మార్చి 16నుంచి రాష్ట్రస్థాయి క్రీడాపోటీలు



సమావేశంలో మాట్లాడుతున్న సీతారామయ్య

భానుపురి (సూర్యాపేట) : కోదాడ పట్టణంలో మార్చి 16, 17, 18తేదీల్లో నిర్వహించే రిటైర్డ్ ఉద్యోగుల రాష్ట్ర స్థాయి క్రీడా సాంస్కృతిక పోటీలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీతారామయ్య అన్నారు. బుధవారం సూర్యాపేట పట్టణంలోని పెన్షనర్ల భవన్‌లో నిర్వహించిన సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన రిటైర్డ్ ఉద్యోగులకు చెస్, క్యారం, షటిల్‌తో పాటు, సూపర్ సీనియర్ సిటీజన్లకు నడక పోటీలు, రిటైర్డ్ మహిళా ఉద్యోగులకు మ్యూజికల్ చైర్స్ పోటీలు, పాటలు, ఏక పాత్రాభినయం తదితర సాంస్కృతిక పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి సుదర్శన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బి.రాంబాబు, కోశాధికారి హమీద్‌ఖాన్, కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాల బాధ్యులు కె.రవీందర్‌రెడ్డి, విద్యాసాగర్‌రావు, జగన్మోహన్, శ్యాంసుందర్‌రెడ్డి, సోమయ్య, బందు కృష్ణయ్య, ఖలీల్, రఘు, నరసయ్య, లక్ష్మీనరసింహారెడ్డి, భాస్కర్‌రెడ్డి, అప్పారావు, అరుణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

అల్వార్‌స్వామి జీవితం ఆదర్శనీయం



అల్వార్‌స్వామి విగ్రహానికి నివాళులర్పిస్తున్న రామారావు తదితరులు

భానుపురి (సూర్యాపేట) : పుస్తకాలతో గ్రామగ్రామాన గ్రంథాలయ ఉద్యమాన్ని నడిపిన అల్వార్ స్వామి జీవితం నేటి సాహిత్యకారులకు ఆదర్శనీయమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. బుధవారం స్థానిక కేంద్ర శాఖ గ్రంథాలయంలో వట్టికోట అల్వారు స్వామి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. అల్వారు స్వామి ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొని ఉన్నత స్థానాలకు ఎదిగారు అని కొనియాడారు. రచయితగా, కవిగా, నవలాకారుడిగా, ప్రజా ఉద్యమకారుడిగా ప్రజలను చైతన్య పరిచాడని అన్నారు. కార్యక్రమంలో గ్రంథ పాలకులు శ్యాంసుందర్‌రెడ్డి, కె.విజయభాస్కర్, సృజన, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సూర్యనారాయణస్వామి కల్యాణోత్సవం



తిమ్మాపురంలోని సూర్యక్షేత్రంలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలోని తిమ్మాపురం శివారులోని పర్వత శ్రేణుల మధ్య ఉన్న శ్రీఅఖండ జ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి ద్వాదశ ఆదిత్య క్షేత్రంలో మంగళవారం రాత్రి సూర్యనారాయణస్వామి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉషాపద్మిని ఛాయా సమేత సూర్యనారాయణస్వామి ఉత్సవ మూర్తులను ఊరేగించి అనంతరం కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. కల్యాణం అనంతరం భక్త బృందాలచే భజనలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు జరిపారు. కార్యక్రమంలో సూర్యక్షేత్ర వ్యవస్థాపకుడు జనార్దన్‌స్వామి, గణపురం నరేష్, కర్నాటి నాగేశ్వర్‌రావు, గుడిపాటి కిరణ్, గుండా ప్రభాకర్, జైపాల్‌రెడ్డి, ఇంద్రారెడ్డి, యాదగిరి, సైదులు, వేదపండితుడు మూర్తి శ్రీనివాసశర్మ, అర్చకులు భీంపాండే, అంకిత్‌పాండే, శ్రీరాంపాండే పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

నూతనకల్ : కాంగ్రెస్ అభివృద్ధికి కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే సామేల్ నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన కోరారు. సమావేశంలో మాజీ ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి గుగులోతు కృష్ణ, నకిరేకంటి వెంకన్న, సైదులు, శ్రీకాంత్, గణేష్, మధు, తదితరులు పాల్గొన్నారు.

చేపలు పట్టేందుకు చెరువుకు గండి

ఆత్మకూర్ (ఎస్) : చెరువులోని చేపలు పట్టేందుకు ఓ వ్యాపారి మండలంలోని తుమ్మల పెన్‌పహాడ్‌లో శివారులో గల కృష్ణసముద్రం చెరువుకు గండిపెట్టిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన చేపల వ్యాపారి చెరువులోని చేపలు పట్టేందుకు నీరు ఎక్కువగా ఉండడంతో ఎవరికి తెలియకుండా గుట్టుచప్పుడు కాకుండా గండిపెట్టి తోడేస్తున్నట్లు స్థానిక రైతులు ఆరోపించారు. చెరువు నీటిని ఖాళీ చేయడంతో వందల ఎకరాల పొలాలు ఎండిపోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పాఠశాలకు స్టడీ చైర్స్ బహూకరణ

నూతనకల్ : మండల పరిధిలోని తాళ్లసింగారం జెడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు సత్యనారాయణ, నర్సయ్య, రాజా, పెంటాచారి, రమేష్, ఆనంద్, ఫణికుమార్ పాఠశాలకు రూ.32వేలు విలువ చేసే 39స్టడీ చైర్స్‌ను బుధవారం బహూకరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

తుంగతుర్తి : విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూర్యాపేట లయన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్, న్యాయవాది గుడిపూడి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో పదోతరగతి చదువుతున్న 60మంది విద్యార్థులకు సూర్యాపేట లయన్స్ క్లబ్ సౌజన్యంతో స్టడీ మెటీరియల్స్, పెన్నులు, పరీక్ష ప్యాడ్లు, డిక్షనరీలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూర్యాపేట లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొండేపల్లి లక్ష్మారెడ్డి, పటేల్ నర్సింహారెడ్డి, హెచ్‌ఎం ప్రవీణ్‌కుమార్, పీడీ యాకయ్య, ఉపాధ్యాయులు సహదేవ్, నవీన్, ప్రసాద్, రవి ఉన్నారు.

42శాతం రిజర్వేషన్ హర్షణీయం

మద్దిరాల : తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్ కేటాయించడం హర్షణీయమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో తాళ్లపెల్లి సురేష్‌గౌడ్, కూజ ఏల్లేష్, ఏలేటి శ్యాంరెడ్డి, కొమ్ము అంజయ్య, కోడి శ్రీశైలం, కాశీం, దండెపల్లి ఉమేష్, చెన్నునాయక్, పొన్నం వెంకన్న పాల్గొన్నారు.

కులగణన దేశానికే ఆదర్శం

అర్వపల్లి : ప్రభుత్వం నిర్వహించిన కులగణన దేశానికే ఆదర్శంగా నిలిచిందని కాంగ్రెస్ మహిళా రాష్ట్ర నాయకురాలు డాక్టర్ బోయలపల్లి రేఖ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. కులగణన దేశవ్యాప్తంగా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

విద్యార్థులకు దాతల చేయూత

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అనాజీపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన సలువోజు భార్గవి, ద్వితీయ స్థానం సాధించిన తండు అజయ్‌కుమార్‌లకు గ్రామానికి చెందిన డాక్టర్ మల్గిరెడ్డి అర్జున్‌రెడ్డి బుధవారం రూ.10వేల చొప్పున నగదుతో పాటు మెరిట్ సర్టిఫికెట్, బంగారు పతకం అందజేశారు. రిటైర్డ్ రిజిస్ట్రార్ చిన్నయ్య కుమార్తె మరియా రాణి జ్ఞాపకార్థంగా ప్రథమ స్థానంలో వచ్చిన విద్యార్థికి రూ.5,016లు, ద్వితీయ స్థానంలో సాధించిన విద్యార్థికి రూ.3,016ల నగదు అందజేశారు. అదే విధంగా తెలుగు సబ్జెక్టులో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థి సలువోజు భార్గవికి అడ్వకేట్ బైరెడ్డి ప్రతాపరెడ్డి రూ.10వేల నగదుఅందజేశారు. అనంతరం లయన్స్ క్లబ్ సూర్యాపేట ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు షూ, బెల్టు, టైలను బహూకరించి పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని అన్నారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి ధరావత్ వస్రాంనాయక్, విద్యుత్ శాఖ డీఈ సైదిరెడ్డి, ఉపాధ్యాయులు నాగమణి, సురేష్‌కుమార్, భాస్కరరావు, ప్రభాకర్, ధర్మేష్, ఖాజామొయినుద్దీన్, రాంమోహనచారి, సాదియా పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణపై అవగాహన

పెన్‌పహాడ్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నులిపురుగుల నివారణ కార్యక్రమంపై ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బందికి మండల వైద్యాధికారి స్రవంతి బుధవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : నులిపురుగుల నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మండల వైద్యాధికారి అశ్రితారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన జాతీయ నులి పురుగుల నివారణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ శరణ్‌నాయక్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.